# తాంసి జడ్పీటీసీ జన్మదిన వేడుకలు



జడ్పీటీసీ రాజుకు కేక్ తినిపిస్తున్న మాజీ ఎంపీ నగేశ్

బోథ్, అక్టోబర్ 7 : బోథ్‌లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం తాంసి జడ్పీటీసీ తాటిపెల్లి రాజు (గంగాధర్‌రావు) జన్మదిన వేడుకలు నిర్వహించారు. జడ్పీటీసీని నాయకులు శాలువాతో సన్మానించి అనంతరం కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ నగేశ్, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, బజార్‌హత్నూర్ మండల నాయకులు పాల్గొన్నారు.

### గణనాథునికి మాజీ ఎంపీ పూజలు

బోథ్, అక్టోబర్ 7: పిప్పల్‌ధరి గ్రామంలో శనివారం వినాయక నిమజ్జనం సందర్భంగా గణనాథునికి ఆదిలాబాద్ మాజీ ఎంపీ నగేశ్ ప్రత్యేక పూజలు చేశారు. నిమ్మజనం సందర్భంగా సర్పంచ్ బీ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ముత్యంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కే ప్రశాంత్, తాంసి జడ్పీటీసీ రాజు, ఉపసర్పంచ్ భీంరావ్, గణేశ్, నానం రమణ, మహిమూద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు సర్కారు సారె

- ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్
- లక్కారంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ

ఉట్నూర్, అక్టోబర్ 7 : ఆడబిడ్డలకు తెలంగాణ సర్కారు సారె అందజేస్తున్నదని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. మండలంలోని లక్కారం గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పండుగలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలు, అభివృద్ధి చేశారన్నారు. ప్రజలు అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఘన్‌పూర్ సర్పంచ్ పంద్ర లత, మత్తడిగూడ సర్పంచ్ మడావి యశోద, నాయకులు మోతీరాం, సీడాం సోనేరావ్, లచ్చుపటేల్, ఆనంద్‌రావ్ పాల్గొన్నారు.



ఉట్నూర్ : చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్

### గిరిజన యువత ఉద్యోగ లక్ష్యంతో ముందుకు సాగాలి

గిరిజన యువత ప్రభుత్వం అందిస్తున్న పోస్టులకు ఉద్యోగ లక్ష్యంగా చదవాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. శంభుగూడ గ్రామంలో ఇటీవల కానిస్టేబుల్ ఫలితాల్లో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికైన ఆత్రం తిరుమన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తిరుమన్ తల్లిదండ్రులు సూర్యారావు, శ్యాంబాయి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురు చేరిక



పార్టీలో చేరిన వారితో జాదవ్ అనిల్

తలమడుగు, అక్టోబర్ 7 : మండలంలోని లాల్‌గడ, సోనపూర్, లక్ష్మీంపూర్ గ్రామాలకు చెందిన పలువురు శనివారం బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పార్టీలో చేరారు. కార్యక్రమంలో లక్ష్మీంపూర్ సర్పంచ్ మనోహర్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అభిరాంరెడ్డి, ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, కృష్ణా రెడ్డి, ప్రసున్ రెడ్డి, పొచ్చన్న పాల్గొన్నారు.

## యువకులు క్రీడల్లో రాణించాలి



ఇచ్చోడ : స్పోర్ట్స్ కిట్ అందజేస్తున్న సర్పంచ్ జాదవ్ అనిత

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 7: యువకులు క్రీడల్లో రాణించాలని సుంకిడి సర్పంచ్ జాదవ్ అనిత అన్నారు. శనివారం సిరికొండ మండలం సుంకిడి, కోసుగూడ గ్రామాల్లో యువకులకు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్ద యాదవ్‌రావ్, రోహిదాస్, తదితరులు పాల్గొన్నారు.

తాంసి, అక్టోబర్ 7: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి, ప్రతి గ్రామానికి కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు అందిస్తున్నట్లు సర్పంచ్ స్వప్నా రత్నప్రకాశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులకు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీకాంత్, నాయకులు అరుణ్‌కుమార్, ఉప సర్పంచ్ కాంత్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

తాంసి, అక్టోబర్ 7 : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దుక్కుతుందని సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు కేమ సదానందం అన్నారు. శనివారం మండల కేంద్రంలోతహసీల్దార్ లక్ష్మితో కలిసి ముగ్గురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కప్పర్ల ఎంపీటీసీ భాగ్యలక్ష్మీ సంతోష్ పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ లక్ష్మి, సర్పంచ్ సదానందం

## 84వ రోజుకు చేరుకున్న దీక్షలు

బోథ్, అక్టోబర్ 7 : బోథ్‌ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 84వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సాధన సమితి సభ్యులు కూర్చున్నారు. వీరికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంఘీభావం ప్రకటించారు. 2010-12 బ్యాచ్ ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు దీక్షా శిబిరానికి వచ్చి కొద్ది సేపు మద్దతుగా కూర్చున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, అక్టోబర్ 7 : మండలంలోని టివిటి గ్రామానికి చెందిన కొడప భీంరావ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేసారు. ఆయన వెంట సర్పంచ్‌లు కొడప విజయ్, సెడ్మాకి సురేశ్, కే దయాకర్, మంగ భీముడు, ఎంపీటీసీ జుగదిరావ్ ఉన్నారు.

## వ్యక్తిగతశుభ్రత పాటించాలి

ఇచ్చోడ, అక్టోబర్ 7: విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని నర్సపూర్ పీహెచ్‌సీ డాక్టర్ రాథోడ్ హిమబిందు అన్నారు. శనివారం మేడిగూడ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనూష, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో రైతు మృతి

గుడిహత్నూర్, అక్టోబర్ 7 : అడవి పందుల నుంచి పంటను రక్షించుకోవడానికి ఓ రైతు దొంగతనంగా అమర్చిన విద్యుత్ తీగలు తగిలి మరో రైతు మృతి చెందిన ఘటన గుడిహత్నూర్ మండలం కొల్హారి గ్రామ శివారులోని ఓ చేనులో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తెలంగాణరావ్‌గూడ గ్రామానికి చెందిన రాయిసిడాం జ్యోతీరాం (55) అనే రైతు కొల్హారి గ్రామ సమీపంలో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగు చేస్తున్నాడు. దాని పక్కనే కొల్హారి గ్రామానికి చెందిన కాగ్నే మాధవ్ అనే రైతు కౌలుకు తీసుకున్న చేనులో మక్క వేశాడు. అడవి పందుల నుంచి పంటను రక్షించుకోవడానికి దొంగతనంగా చుట్టూ తీగలను అమర్చి దానికి కరెంట్ సరఫరా ఇచ్చాడు. ఈ క్రమంలో ప్రతి రోజూ మాదిరిగా జ్యోతీరాం పశువులను మేతకు తీసుకొని వెళ్లాడు. మధ్యాహ్నం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చేనుకు వెళ్లి వెతుకగా మాధవ్ చేనులో అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి మృతి చెంది ఉన్నాడు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ ఏఈ గౌతం సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా విద్యుత్ తీగలు అమర్చి ఒకరి మృతికి కారణమైన ఆ రైతుపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గుర్రాలతండాలో భాగవత సప్తాహం



శోభాయాత్ర నిర్వహిస్తున్న మధురులు

బోథ్, అక్టోబర్ 7 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం గుర్రాలతండా గ్రామంలో డాక్టర్ కర్తారసింగ్, కైలాస్‌సింగ్ ఆధ్వర్యంలో శ్రీమద్ భాగవత సప్తాహం శనివారం ప్రారంభమైంది. ఈ నెల 13 వరకు కొనసాగనుంది. మొదటి రోజు సొనాల నుంచి గుర్రాలతండాలోని గురుసాహెబ్‌చంద్ జిన్నింగ్ మిల్లు వరకు భారీ శోభాయాత్ర చేపట్టారు. భాగవత గ్రంథాలతో పాటు కలశాలను తలపై పెట్టుకొని ఊరేగింపుగా తీసుకెళ్లిపూజలు చేశారు. భాగవత గీతా పారాయణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీ యశ్వీర్‌దీక్షిత్ మహరాజ్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి మహరాజ్‌లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మధురులు పాల్గొన్నారు.

# పత్తి అమ్మకానికి ఆధార్ ఉండాలి

గుడిహత్నూర్, అక్టోబర్ 7 : పత్తి అమ్మకానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొత్త నిబంధనలు పెట్టిందని జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. సీతాగొంది గ్రామంలోని రైతు వేదికలో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతులకు పత్తి అమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ మద్దతు ధర మార్కెట్లో లభించాలంటే ఆధార్ ఉంటేనే కొనుగోలు చేస్తారన్నారు. రైతులు క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ. 7020 పొందాలంటే వేలిముద్ర(బయోమెట్రిక్) విధానం ద్వారా ఆధార్ ప్రమాణీకరణ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మడావి ధనలక్ష్మి, మండల వ్యవసాయాధికారి దామా రేవతి, ఏఈవో శ్రీధర్, సెక్రటరీ రమేశ్, సీతాగొంది, గర్కంపేట్, మాల్కాపూర్, వైజాపూర్, కమలాపూర్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

బోథ్, అక్టోబర్ 7 : బోథ్‌కు చెందిన మల్లెపూల చిన్నారెడ్డి అనే రైతు పొలంలో శనివారం పత్తి పంట క్షేత్ర ప్రదర్శ ఏర్పాటు చేశారు. న్యూజివీడు సీడ్స్‌కు చెందిన ఆద్య అనే రకం పత్తిని సదరు రైతు సాగు చేస్తున్నాడు. అధిక వర్షాలను తట్టుకొని పూత, కాత అధికంగా ఉండడంతో మిగతా రైతులకు చూపించారు. బోథ్, కరత్వాడ, కన్గుట్ట గ్రామాల రైతులు పంటను పరిశీలించారు. కార్యక్రమంలో సేల్స్ అధికారి మహేందర్, రైతులు పాల్గొన్నారు.